17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 8 జనవరి 2024
పేజీలు : 8

## మెరుగైన సేవలు అందించాలి : ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 7): వైద్యరంగాంలో మెరుగైన సేవలను అందించాలని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీలో కెఎస్‌బి ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రవినాయక్, రెడ్డిగళ్ల సుమన్,నాయకులు సప్పిడి రాజు ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, డాక్టార్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల ప్రగతితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



- ఎస్.బి.పల్లిలో మనూరు - మనబడి పథకం ద్వారా రూ.25లక్షలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల ప్రారంభం
- హెచ్ఎండిఏ నిధులు రూ. 45లక్షలతో చేపట్టిన సిసిరోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపనలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, మేజర్‌న్యూస్ (జనవరి 07): గ్రామాలు, తాండాల ప్రగతితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలు, తాండాల్లో ప్రజలకు మౌళిక వసతుల కల్పన మొదలు సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తుందని ఆయన వివరించారు. కొత్తూర్ మండలం శేరిగూడ భద్రయ్యపల్లి గ్రామంలో మన ఊరు- మనబడి పథకం ద్వారా 25లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాలకు అదే విధంగా 15వ ఆర్థిక సంఘం, హెచ్ఎండిఏ నిధులతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి ప్రారంభ కార్యక్రమంతో పాటు హెచ్ఎండిఏ నిధులు 45లక్షల రూపాయలతో చేపట్టే సిసిరోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, జడ్‌పిటిసి ఎమ్మె శ్రీలతసత్యనారాయణ, ఎంపిపి మధుసూధన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డిలు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మిగతా 4లో

## అట్టహాసంగా రోటర్‌డ్యాం స్కూల్ వార్షికోత్సవం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 07): విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ చూపాలని సహకార వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన అనుముల శ్రీకార్ అన్నారు. మండలంలోని చౌదరిగూడ గ్రామం విజయపురి కాలనీలోని రోటర్‌డ్యాం ఇంటర్నేషనల్ పాఠశాల వార్షికోత్సవ(ఏనికెహచ్) వార్షిక సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ మందడి విజయసింహారెడ్డి, డైరక్టర్ శ్వేతారెడ్డి, ప్రిన్సిపాల్ రూపారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనుముల శ్రీకార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందని, నేటి బాలబాలికలను తీర్చిదిద్దడంలో విద్యాలయాలు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, అందుకు ఉపాధ్యాయులు, యాజమన్యాలు పాటుపడాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా టి.ఇ.ఎఫ్ మాజీ డైరక్టర్ ఎం.వాసుదేవ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్క తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని వారి యొగ క్షేమాలతో పాటు వారి మానసిక పరిస్థితిపై కూడా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని ఆయన అన్నారు. చిన్నారులు విద్య పట్ల భయం లేకుండా విద్యను ఇష్టపడి అభ్యసనం చేసే పరిజ్ఞానాన్ని ఉపాధ్యాయులు కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య, గౌరవ అతిథులను పాఠశాల చైర్మన్ విజయసింహారెడ్డి సత్కరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయి నగర్ కాలనీలో ముగ్గుల పోటీలు

పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (జనవరి 07): పీర్జాదిగూడా మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్‌లో మకర సంక్రాంతి సందర్భంగా శ్రీ సాయి నగర్ కాలనీలో ముగ్గుల పోటీలను 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మెగా ముగ్గుల పోటీలలో విహారిక కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీ, సాయి హిల్స్ కాలనీ, క్రాంతి కాలనీ ల నుండి ఆడపడుచులు, మహిళ సోదరణులు, యువతులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో మొదటి పది బహుమతుల తో పాటు పోటీలో పాల్గొన్న మహిళలక కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ యొక్క ముగ్గుల కార్యక్రమంలో విహారిక, శ్రీ సాయి నగర్ ,సాయి హిల్స్,క్రాంతి కాలనీల అధ్యక్షకార్యదర్శులు, పెద్దలు, నాయకులు, మహిళ నాయకురాళ్లు, మహిళలు, యువతియువకులు పాల్గొన్నారు.



# కాకతీయ సేవా సమితి ఆద్వర్యంలో సంక్రాంతి సంబురాలు..







మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 07): కాకతీయ సేవా సమితి కమ్మ సంఘం మణికొండ వారి ఆద్వర్యంలో అప్పా జంక్షన్ వద్ద నిర్వహించిన సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాగంటి మురళిమోహన్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జంట నగరాల్లో మొట్టమొదటి సారిగా దాదాపు 16వే మందకి పైగా హజరయ్యారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలు, గాలిపటాల సందడి, కొడి పందాల లాంటి కార్యక్రమాలతో ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. ఇంత అద్భుతమైన కార్యక్రమం నిర్వహించిన కాకతీయ సేవా సమిటి మణికొండ సంధ్య కన్వెన్షన్ కోడికూర చిట్టిగారి రెస్టారెంట్‌వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కోడే దుర్గాప్రసాద్, చల్లా రాజేంద్రప్రసాద్, కెవి చౌదరి, డాక్టర్ కూరపాటి కృష్ణయ్య, డాక్టర్ నిమ్మగడ్డ ఉపేంద్రనాథ్, భారతీయం సత్యవాణి, డాక్టర్ కోసరాజు సుచరిత, శ్రీ గూడురు సత్యనారాయణ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరమార్శించిన డోకూర్ ప్రభాకర్ రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 07) : మండల పరిదిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన గౌర్రె చెన్నమ్మ అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందడం జరిగింది. చెన్నమ్మ మృతి విషయం గ్రామ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ మృతురాలి కుటుంబ సభ్యులను పరమార్శించి తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని గ్రామ నాయకుల ద్వారా అందజేశారు. అదేవిధంగా ఎంపిటిసి సునీత సుదర్శన్ రెడ్డి తన వంతు సహకారంగా బాదిత కుటుంబానికి 2వేల రూపాయలు ఆర్థిక సాహయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, వార్డు సభ్యులు సొప్పరి శ్రీనివాసులు, సాప్పరి రాము, నాయకులు అంజన్ రెడ్డి, చంద్రయ్య, ఆంజనేయులు, ఎల్లయ్య, భీముడు, మల్లేష్, బాలస్వామి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ పరిశీలించిన మేయర్, అధికారులు

బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 07); స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీలో ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల డాటా ఎంట్రీ నిర్వహణను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్ పేట్ మున్సిపల్ మేయర్ చిగురింత పారిజాత నరసింహా రెడ్డితో పాటు పలువురు అధికారులు పరిశీలించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఆరు గ్యారెంటీల దరఖాస్తులను డాటా ఎంట్రీ చేస్తున్న సభ్యులందరికీ జాగ్రత్తగా ప్రజాపాలన ఇన్చార్జి ఆఫీసర్లు తో బి ఎం సి మేయర్ కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు ఆఫీసర్ రాజేశ్వర్ రెడ్డి, కమిషనర్ సుమన్ రావు, మేనేజర్ నగేష్ బాబు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, అగర్వాల్ శిక్షా సమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

చార్మినార్, మేజర్ న్యూస్:హైదరాబాద్ లోని రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, అగర్వాల్ శిక్షా సమితి సంయుక్తంగా హైదరాబాద్ చర్కమాన్ అగర్వాల్ శిక్షా సమితి ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రమోద్ కుమార్ కేద్రా, అధ్యక్షులు, అగర్వాల్ శిక్షా సమితి, అగర్వాల్ శిక్షా సమితి ముఖ్య సభ్యులు డా.నమ్రత శర్మ, డైరెక్టర్ రెనోవా ఎన్ఐజీఎల్ హాస్పిటల్స్, డా.పాలంకి సత్య దత్తాత్రేయ, డైరెక్టర్ చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, డా.యుగంధర్ శర్మ, సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, రవీందర్నాథ్ గరగ, సీఓఓ, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఇతర వైద్యులను శాలువ కప్పి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఓఓ రవీందర్నాథ్ గరగ మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్నికి తోడ్పాటు అందించిన అగర్వాల్ శిక్షా సమితి వారికి కృతజ్ఞతలు తెలిపారు. రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ కు చెందిన వైద్యులు డా.పాలంకి సత్య దత్తాత్రేయ, డైరెక్టర్ చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్, డా.యుగంధర్ శర్మ, సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, డా.రాఘవ్ సునీల్, సీనియర్ కన్సల్టెంట్ ఎండోస్కోపిక్ స్పైన్ సర్జన్, డా. మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, డా. గాయత్రి, కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్, డా.సూర్య ప్రకాష్ హెడ్డా, కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ పీడియాట్రిషియన్, డా.మధులత, కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, డాక్టర్ నవీన్ రెడ్డి, కన్సల్టెంట్ న్యూరో సర్జన్, డా.దివ్య కిరణ్, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, డా.మాధవి మాజేటి, కన్సల్టెంట్ ఆప్తల్మాలజిస్ట్ మరియు క్యాన్సర్ బ్రాఎందం లతో పాటు పలుమోహన్ రావు, జనరల్ మేనేజర్, బిజినెస్ డెవలప్ మెంట్, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, ప్రమోద్ కుమార్ కేద్రా, అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం పేరుతో సంక్షోభ పాలనను సాగించిన బిఆర్ఎస్



కప్పాటి శివరామకృష్ణా రెడ్డి

మహేశ్వరం,మేజర్ న్యూస్(జనవరి 7):సంక్షేమం పేరుతో సంక్షోభ పాలనను సాగించిన బిఆర్ఎస్‌పార్టీఅని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మీడియా విభాగం సంయుక్త సమన్వయకర్త కప్పాటి శివరామకృష్ణ రెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం మండల కేంద్రములో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కప్పాటి శివరామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షోభ పాలనను సాగించి గురువింద రీతి నీతి మాటలు మాట్లాడుతున్నారని అన్నారుసంక్షేమం పేరుతో సంక్షోభ పాలనను సాగించింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులని పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం ఇవ్వాలని అడగడం గురువింద రీతిగా వుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు దళిత బందు,దళిత ముఖ్యమంత్రి,దళితులకు మూడు ఎకురాలు, నిరుద్యోగ భృతి, రెండుపడకల గదలు, బిసిబందు, గిరిజన బందు గృహలక్ష్మి అనేక హమీలు ఎందుకు అమలు చేయలేదో ముందు ప్రజలకు తెలయ జేయాలని ఆ తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల మీద మాట్లాడలని అన్నారు.పదేళ్లుగా గుర్తుకురాని హామీలు గత ఎన్నికల ముందు అడావిడిగా సంక్షేమం పేరుతో అర్హులకు మొండిచేయి చూపించి అనర్హులకు అందించారని ఎన్నికల ముందు ఓటర్లను మభ్యపెట్టి అభివృద్ధి పేరుతో అనేక శంకుస్థాపనలు చేసి గెలిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముందు వాటిని పూర్తి చేయాలని సూచించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ సంక్షేమం పథకాల పేరుతో రాష్ట్రంలో దోపిడీ చేసి అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు.మోసాలు చేయడంలో అబద్దాలు మాట్లాడడంలో అవినీతి,ఆక్రమణల బిఆర్ఎస్ నాయకులకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి తీసుకువెళ్ళినా,అప్పుల రాష్ట్రంగా మార్చినా ఆరు నూరైనా ఆరు గ్యారంటీ పథకాలని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, అధికారం లోకి వచ్చిన నెల లోపే ఆరు గ్యారంటీలో కొన్నిటిని ఇప్పటికే అమలు చేస్తూ ప్రజా అభిమానాన్ని చూరగొన్నాము అని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో లబ్ధి పొందడానికి ఎన్ని అసత్య ఆరోపనలు చేసిన ఆబాండాలు మోపిన తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ను నమ్మే స్థితిలో లేరని అన్నారు.

# ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతల వితరణ



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 07): అయోధ్య రామయ్య అక్షింతలు వితరణ ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కందుకూరు మండలం దాసర్లపల్లిలో ప్రముఖ పురోహితులు రేపల్లె రాజుశర్మ ఆధ్వర్యంలో శ్రీరాముని చిత్రపటం రథంపై పెట్టి భజనకీర్తలతో ఊరేగింపు చేస్తు ఇంటింటికి అక్షింతల వితరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పొలమోని బాలమణి అశోక్ ముదిరాజ్, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



మియాపూర్,మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ గెలువు కోసం కృఎషి చేసిన ప్రతి కార్యకర్తకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కృఎతజ్ఞతలు తెలిపారు.ఆదివారం మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కృఎతజ్ఞత సభలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీని అఖండ మెజారిటీతో ఘనంగా గెలిపించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని మన ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కార్యకర్తల ఆత్మీయ కృఎతజ్ఞత సమ్మేళన కార్యక్రమం జరువుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాదిస్తుందని రాగం దీమా వ్యక్తం చేశారు. ఎంపీ రంజిత్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించుకుని శేరిలింగంపల్లి అభివృఎద్ధికి పాటుపడుదామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో తదితర డివిజన్ అధ్యక్షులు, తదితర డివిజన్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డ్ మెంబర్లు, బస్తీ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ ఇంచార్జి లు, సభ్యులు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ...

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా : కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్





హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ,నియోజకవర్గ అభివృఎద్ధికి కృఎషి చేస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ఆదివారం మియపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ లో జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి,బస్తి స్థానిక ప్రజలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.మియపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ బస్తీలో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు,స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కోటిగా పరిష్కారం చూపే విధంగా కృఎషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక ఇళ్ల పట్టాలు, మంజీర పైప్ లైన్ నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజ సమస్యలను ఆయన దృఎష్టికి ప్రజలు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఇలియస్ షరీఫ్, సాంబశివరావు, మడిమిట్టి కృఎష్ణ,భాస్కర్ గౌడ్,రామచందర్,రమేష్, ప్రభాకర్, శంకర్,సాయి, రమేష్,రవి కుమార్,అసిఫ్,అరుణ్,సాయి కుమార్ గౌడ్,వేణు,రాజు,ప్రదీప్, రాంబాబు, సురేష్, నవీన్,ప్రవీణ్ కుమార్, ఉదయ్, వెంకట్,మహిళలు కవిత,గీత, విజయలక్ష్మి, వాసవి,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలి : టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని భారత టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ పేర్కొన్నారు. ఆదివారం ఆర్ జీ రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా నడువుతున్న సూర్య ద గ్లోబల్ స్కూల్ మూడు శాఖలు 5000 మంది విద్యార్థులకు వార్షిక ఆటల వేడుక అంగరంగ వైభవంగా బాలయోగి స్టేడియం గచ్చిబౌలి లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ క్రీడలను ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ . మనం ఎంచుకున్న రంగాన్ని ఇష్టంతో చేసినప్పుడు అందులో విజయం సాధించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రతిభ అనేది ఉంటుందని దాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఇలాంటి క్రీడ పోటీలతో అది సాధ్యమవుతుందన్నారు.అంతకు ముందు విద్యార్థులు తమ ఆటపాటలతో అలరించారు. 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు పోటీల్లో తమ ప్రతిభను క్రీడా స్ఫూర్తిని చాటారు. పోటీలు ఆసక్తికరంగా ఆహ్లాదంగా నిర్వహించారు. ప్రతి పోటీకి మధ్యలో మంచి సాంస్కృఎతిక కార్యక్రమాలను జోడించి రక్తికట్టించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ టిఎంఐ గ్రూప్,ఐఐటి చెన్నయ్,ఐఐఎం అహ్మదాబాద్ త్యాగరాజన్ మురళీధరన్, ఆర్ జీ రావు ట్రస్ట్ చైర్మన్ శ్రీ బొంత నర్సింగరావు, ట్రస్ట్ వ్యవస్థాపకులైన దామదార్ రావు , మేనేజ్మెంట్ ట్రస్టీ డా. సునీత, సీనియర్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ధరిత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాల్లో గెలుపొందిన విద్యార్థులకు పత్రాలతో పాటు పతకాలు జ్ఞాపికలు అందజేశారు.

## శ్రీశ్రీ కళావేదిక 127వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం మరియు యూత్ ఫెస్ట్ బ్రోచర్ ఆవిష్కరించిన సామ

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రపంచ ప్రఖ్యాత గుర్తింపు పొందిన అంతర్జాతీయసాహిత్య, సాంస్కృఎతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృఎతిక అకాడమీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, గుర్రం జాషువా కవి అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, శ్రీశ్రీ కళా వేదిక జాతీయకన్వీనర్ అంతర్జాతీయ సమన్వయ కర్త కొల్లి రమావతి ఆధ్వర్యంలో జనవరి 21వ తేది 2024 ఆదివారం త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాదులో నిర్వహించే శ్రీశ్రీ కళావేదిక 127వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం మరియు యూత్ ఫెస్ట్ బ్రోచర్ ను ఈ రోజు హైదరాబాద్ లో బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్ కుమార్ మరియు శ్రీశ్రీ కళావేదిక జాతీయ కార్యదర్శి డా. సతీష్ ఎర్ర పాల్గొన్నారు.



## బస్తి దవఖానను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , రాగిడి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్ : మల్లాపూర్ డివిజన్ మర్రిగూడ లో గల బస్తి దవఖానను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి లు పరిశీలించారు. ఈసందర్భంగా. బసీదాఖానాలలో సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేదని తనిఖీ చేసి అనంతరం మర్రిగూడ బస్తీలో పర్యటించి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థల గురించి అడిగి తెలుసుకున్నారు. .అనంతరం మర్రిగూడ చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణకు భూమి పూజ కార్యక్రమం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఎంబి సీ చైర్మన్ తాడూరు శ్రీనివాసరావు గారు, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి గారు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి గారు, కొత్త రామారావు గారు, ప్రతాప్ రెడ్డి, బాల్ రెడ్డి, స్టార్ రెడ్డి, రాజేష్ స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా,మేజర్ న్యూస్ : మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్లో కైలాసగిరి శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో అధ్యక్షులు డాక్టర్ ధనుంజయ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి లు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు టెంపుల్ చైర్మన్ ధనుంజయ రెడ్డి తీర్థ ప్రసాదాలు అందజేసి వారిరువురిని శాలువాలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా,మేజర్ న్యూస్ : ఎ ఎస్ రావు నగర్ డివిజన్ పద్మశాలి టౌన్షిప్ లోని క్యానన్ ఆగ్రో ఫుడ్ వారి 2024 క్యాలండర్ ను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మా రెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో, నిర్వాహకులు నరసింహ, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరీ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ సెక్రటరీలు కాసం మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, మహిళా ప్రెడిడెంట్ కైప శిరీష రెడ్డి, . రహీమ్, యాకయ్య , కాలనీవాసులు నవీన్ ,అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల ప్రగతితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం





**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా సర్పంచ్, సంబంధితశాఖల అధికారులు, నాయకులతో కలిసి ప్రథమిక పాఠశాల , ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను ఎమ్మెల్యే వీర్లపల్లి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు పకడ్బందీగా రూపొందించి అమలుచేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ఎలాంటి వివక్ష లేకుండా అర్హులందరికి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వున్నట్లు వీర్లపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శరత్‌చంద్రబాబు, ఉప సర్పంచ్ ఎమ్మె బాలరాజు, కో ఆప్షన్ సభ్యులు లింగారం సురేష్ గౌడ్, దేవేందర్ ముదిరాజ్ వివిధ గ్రామాల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ జనవరి 7 : అమనగల్లు మున్సిపాలిటీ కి చెందిన కండే సుమన్ చంద్రిక కుమార్తె కీర్తికా మొదటి పుట్టినరోజు వేడుకలు విటాయిపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ వేడుకకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు .జగన్, శివలింగం, కే.ఎన్.ఆర్ యూవసేన అధ్యక్షుడు బాబా, జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్, భాస్కర్, కృాఎష్ణ, సురేష్, సత్యం, శ్రీనివాస్, నాజర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్ని ధ్వంసంచేసినవారిని కఠినంగా శిక్షించాలి

- తాగుబోతుల చేతిలో అవురుపల్లిలో సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహ ధ్వంసం
- మండల వ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు, అవురుపల్లి, ఇర్విన్, సుద్ధపల్లిలో రాస్తారోకోలు
- ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్న ఇబ్రహీంపట్నం ఏసిపి శ్రీనివాస్‌రావు
- దుండగులను కఠినంగా శిక్షించాలని పోలీసులకు గౌడసంఘం అధ్యక్షులు, నాయకుల ఫిర్యాదు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07): దళిత బహుజనుల సామ్రాజ్య స్థాపన కొరకు పోరుసల్పిన దళిత,బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై ప్రభుత్వం కఠినచర్యలు చేపట్టాలని మాడ్గుల మండల గౌడసంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్, వివిధ గ్రామాల గౌడసంఘం నాయకులు డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ ప్రభుత్వం చర్యలు చేపట్టి మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని వారు కోరారు. మాడ్గుల మండలం ఆవురుపల్లి గ్రామంలో శనివారం రాత్రి కొంతమంది దుండగులు తాగిన మైకంలో బీరు సీసాలు,రాళ్లతో గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఈ మేరకు ఆదివారం విగ్రహ ధ్వంసాన్ని గుర్తించిన స్థానిక గౌడ సంఘం నాయకులు పాపన్నగౌడ్ విగ్రహ ధ్వంసాన్ని నిరసిస్తూ ఆమనగల్లు – మాడ్గుల ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అదే విధంగా పాపన్నగౌడ్ విగ్రహ ధ్వంసం విషయం తెలుసుకున్న మాడ్గుల మండలంలోని ఇర్విన్, సుద్ధపల్లితో పాటు వివిధ గ్రామాలలో బహుజన సంఘాల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి గౌడసంఘం నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అవుర్‌పల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో గౌడసంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో రాత్రి వేళల్లో మద్యం మత్తులో దుండగులు మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని, పరిస్థితి ఇలాగే కొనసాగితే గ్రామాల్లో మహనీయుల విగ్రహాలు భవిష్యత్ తరాలకు కనిపించకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండ పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు.సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహ ధ్వంసానికి పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అవురుపల్లి, ఇర్విన్, సుద్ధపల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో గౌడ సంఘం, బహుజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అవురుపల్లిని సందర్శించిన ఇబ్రహీంపట్నం ఏసిపి

మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం ఏసిపి శ్రీనివాసరావు మాడ్గుల సి.ఐ రాజశేఖర్‌గౌడ్‌తో కలిసి అవురుపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విగ్రహ ధ్వంసం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విగ్రహ ధ్వంసానికి పాల్పడ్డ దుండగులను గుర్తించి కఠినచర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన గౌడ సంఘం నాయకులతో పేర్కొన్నారు. కాగా విగ్రహ ధ్వంసానికి పాల్పడ్డ కొందరు యువకులను మాడ్గుల పోలీస్‌స్టేషన్‌కు తరలించగా గ్రామస్థులతో పాటు గౌడ సంఘం నాయకులు ఆదివారం రాత్రి పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నట్లు తెలిసింది.

# మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తోటి విద్యార్థులు



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 07)ఊహించని రీతిలో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితురాలి కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి పరమేశ్వరి కుటుంబానికి సరైన సమయంలో సహాయం అందించిన తోటి విద్యార్థి మిత్రులు. ఆదివారంయాచారం మండల పరిధిలో నందివనపర్తి గ్రామానికి చెందిన తెలుగమల్ల పరమేశ్వరి తండ్రి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని పదవ తరగతి వరకు తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృా ఎత్యువాత పడటంతో ఆ కుటుంబానికి తన క్లాస్మేట్స్ కలసి 14,500 ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ మా తోటి స్నేహితురాలి తండ్రి మరణించడం వల్ల కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు పడ్డ విషయాన్ని తెలుసుకుని ఎస్ఎస్ సి 2010 –11 బ్యాచ్ విద్యార్థులు ఆపదలో ఉండే తన స్నేహితురాలిని ఎలాగైనా సహాయ పడాలని ఉద్దేశంతో తల కొంత పోగు వేసుకొని 14 500 రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. మిత్రురాలి కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండె రాఘవేందర్, హనుమంతు రామకృాఎష్ణ, రాయికంటి రజిత,జనిగ శ్రీలత, పోలోజు రవికుమార్ ,నర్ర మల్లేష్,సామ మధుకర్ తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రొఫెసర్ కోదండరాం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 7 : ఆమనగల్లు పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ఆమనగల్లు కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు యాదిలాల్ ముద్రించిన 2024 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్, డైరీలను తెలంగాణ రాష్ట్ర జేఏసీ కన్వీనర్, జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం హైదరాబాదులో ఆదివారం ఆవిష్కరించారు. న్యాయవాది యాదిలాల్ ముద్రించిన డైరీ క్యాలెండర్లను చూసిన ప్రొఫెసర్ కోదండరాం ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పిఆర్‌టియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బి. శేఖర్ రెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 07): టీఎస్ పి ఆర్ టి యు 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బి ఎన్ రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆదివారం అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులకు విద్యను అందించి ఉపాధ్యాయులే భావి భారత నిర్మాతలుగా తోడ్పడుతున్నారని అన్నారు. ఉపాధ్యాయుల వృాఎత్తి నేటి రోజుల్లో అనేక సవాళ్లతో కూడుకున్నదని ఆయన వాక్యానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య. పి ఆర్ టి యు టీఎస్ అసోసియేషన్ అధ్యక్షులు అండెం ప్రతాప్ రెడ్డి. మండల అధ్యక్షులు మర్రపల్లి మహేష్ యాదవ్. గౌరవాధ్యక్షులు కలకొండ భోజయ్య. ప్రధాన కార్యదర్శి చాట్ల యాదగిరి. జిల్లా బాధ్యులు సిహెచ్ సురేష్. పందిరి వెంకటరెడ్డి. యుగంధర్ .పెర్కేటి రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వమంటే కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 07); మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నివాసం తక్కు గూడ లో పలువురు కాంగ్రెస్ నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభయహస్తం ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి గత నెల 28 నుండి నిన్నటి వరకు సాగిన ప్రజాపాలన కార్యక్రమం ఎలా జరిగిందని నాయకులను అడిగి ప్రజల నుండి ప్రయాస స్పందన ఎలా ఉంది అని అడిగారు. నాయకులు మున్సిపాలిటీ పరిధిలోని డివిజన్లలో త్వరలో ప్రభుత్వ అధికారులు దరఖాస్తులు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను ఎంపిక కోసం విచారణ చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అసలైన లబ్ధిదారులకు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా నిలవాలని కే. లక్ష్మారెడ్డి కోరారు. జడ్పీటిసి ఏనుగు జంగారెడ్డి, నవారు మల్లారెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరు క్రీడా స్పూర్తిని కనభరచాలి : ఎంపీటీసీ సురసాని రాజశేఖర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 07): క్రీ డల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్పూర్తిని కనభరచాలని ఎంపీటీసీ సురసాని రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండల కేంద్రంలో నవతరం యూత్ అసోసియేష్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ 4 వ సీజన్ క్రీడలు ప్రారంభ మయ్యాయి. ఆదివారం యూత్ అధ్యక్షుడు ఉడుతల శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన కార్యక్రమానికి ఎంపీటీసీ పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ...

## నవతరం యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ 4 సీజన్ ప్రారంభం

క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని కలిగిస్తాయని, ప్రతిభ ఉన్న క్రీడాకారులు వెలుగులోకి తీసుకరావడానికి ఎంతో దోహదం చేస్తాయని ఈసందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో యూత్ మాజీ అధ్యక్షులు తాళ్ళ కార్తిక్,ఎండి అజీజ్, సౌడపు వెంకటేష్ గౌడ్, డి.రఘుబాబు, టి.వినోద్ చారీ,కె. ప్రశాంత్ చారీ,మహేందర్‌రెడ్డి, సభ్యులు సాయికుమార్, వంశీ, అఖిల్, మల్లేష్, ప్రశాంత్,పృథ్వీ, మహేందర్, చోటు, శేఖర్, దిలీప్, నవీన్, వినయ్, నరేందర్, సూరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇర్విన్‌లో ఘనంగా అయోధ్య రామమందిర అక్షింతల ఊరేగింపు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో ఆదివారం అయోధ్య రామమందిర అక్షింతల ఊరేగింపు కార్యక్రమాన్ని రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా అందిన స్వామివారి అక్షింతలకు స్థానిక ఆలయంలో గ్రామ పురోహితులు పప్పు వెంకటరమణ శర్మ, గుండాల బాల సుబ్రహ్మణ్య శర్మల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 7గంటలకు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుండి పాటిగడ్డ దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యాయాదవ్, మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ, వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, గాదెమోని మల్లేష్‌గౌడ్, ఈసం తుప్పలయ్యాగౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు సూధిని శ్రీనివాసరెడ్డి, మాదాసు వెంకటయ్య, కాసుల ఓంకారం, కండె వెంకటేష్, అలంపల్లి రమేష్, అశోక్, కొప్పుల వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, వేణురెడ్డి, బొడ్డు యాదయ్య, హరీష్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సస్పెండ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి07):పహాడీ షరీఫ్ పోలీస్ ఇన్స్పెక్టర్ సతీష్ సస్పెండ్ అయ్యారు. రాచకొండ కమిష నరేట్ పరిధి పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ కె.సతీష్ ను సస్పెండ్ చేస్తూ రాచకొండ కమిషనర్ ఉత్త ర్వులు జారీ చేశారు. మహేశ్వరం మండలం తుక్కు గూడలోని భూ వివాదంలో జోక్యం చేసుకున్నందుకు ఇన్స్పెక్టర్ సతీష్ ను సస్పెండ్ చేస్తున్నట్లు అధి కారులు తెలిపారు.గతంలో కూడా పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ లు పలు కారణాలవల్ల బదిలీ అయ్యారు.ఇప్పుడు ఇన్స్పెక్టర్ కే.సతీష్ సస్పెండ్ కావడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# సీఎం రేవంత్‌ను కలిసిన డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 07): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం హైద్రాబాద్ జూబ్లిహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్‌రెడ్డిని కలిసి శాలువాలతో సత్కరించినట్లు వివరించారు. ఈ మేరకు శ్రీనివాస్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ముఖ్యమంత్రిని సత్కరించిన అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వపరంగా ప్రత్యేక చొరవచూపాలని కొరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోయినట్లు ఆయన వివరించారు.

# ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన...



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 07) ః వీ ఆర్ ఫర్ యు సహయోగ్ చారిటబుల్ ట్రస్టు వారి ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్‌లోని పైప్‌లైన్ పెట్రోల్ పంప్ ఎదురుగా గల గవర్నమెంట్ ప్రైమరి స్కూల్‌లో అన్ని రకాల డాక్టర్ల సేవలలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నోయల్ పార్మా వారి మందులు అందె లక్ష్మణ్‌రావు, నరేష్ ఆర్థిక సాయంతో ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. అనంతరం 1200 స్థానికులు పాల్గొన్నారని, వారికి ఉచిత మెడిసెన్‌తో పాటు న్యూట్రిషన్ కిచిడి ప్యాకెట్ పోందినారని ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పాల్గుణ కుమార్, డాక్టర్లు రావుస్, శ్రీకాంత్, ఆడేం మనోహర్, మహమ్మద్ అహమ్మద్ హస్సేన్, ప్రభావతి తో పాటు చారిటబుల్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఏఐ ప్లాట్‌ఫారమ్ జెనీకనెక్ట్‌ఆర్‌ఎక్స్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఉప్పులూరి కే హెచ్ పర్సనలైజ్డ్ మెడిసిన్ క్లినిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన 'జెనీకనెక్ట్‌ఆర్‌ఎక్స్' ను ఏఐజీ హాస్పిటల్స్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీ ఛైర్మన్, చీఫ్ డాక్టర్ డీ నాగేశ్వర్ రెడ్డి జూబ్లీ హిల్స్ లో శుక్రవారం ప్రారంభించారు. ఇది ఉప్పులూరి గ్రూప్‌లో భాగమైన డయాగ్నస్టిక్ వింగ్ అయిన జెనీపవర్‌ఆర్‌ఎక్స్ లో ఒక వినూత్న ఏఐ ప్లాట్‌ఫారమ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో పర్సనలైజ్డ్ మెడిసిన్ ప్రామాణిక అభ్యాసంగా మారాలన్నారు. ఈ విషయంలో పరిశోధనలు జరగాలన్నారు. ప్రతి ఒక్కరికీ కచ్చితమైన, సమర్థవంతమైన, సరసమైన పర్సనలైజ్డ్ ఔషధాలను అందించడం అనేది కీలకం అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయేందర్ తుల్లా మాట్లాడుతూ జెనీకనెక్ట్‌ఆర్‌ఎక్స్ జన్యు సమాచారాన్ని డీకోడ్ చేయడం ద్వారా డ్రగ్ డిస్కవరీలో విప్లవాత్మక మార్పులు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. మరింత ప్రభావవంతమైన చికిత్స కోసం పర్సనలైజ్డ్ చికిత్సను ప్రారంభించాలన్నారు. ఇది ఔషధ ఆవిష్కరణలో విప్లవాత్మకమైన సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా జెనీపవర్‌ఆర్‌ఎక్స్ డాక్టర్ కళ్యాణ్ ఉప్పులూరి మాట్లాడుతూ జెనీకనెక్ట్‌ఆర్‌ఎక్స్ ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉందన్నారు. ఇది కచ్చితమైన వైద్యాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. మెదడు క్యాన్సర్, మోనోజెనిక్ డయాబెటిస్, పార్కిన్సన్స్ వ్యాధి, అధిక కొలెస్ట్రాల్, ఆటిజంపై దృష్టి సారించామని తెలిపారు. మా ప్రాసెస్ పేటెంట్ అప్లికేషన్ ఆవిష్కరణ పట్ల మా అంకితభావాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హిమ చల్లా మాట్లాడుతూ ఏఐజీ హాస్పిటల్స్‌తో మా సహకారం ఫార్మాకోజెనోమిక్స్ అధ్యయనానికి దారితీసిందన్నారు. జెనీకనెక్ట్‌ఆర్‌ఎక్స్ ఆవిష్కరణ సంభావ్య అణువులను అంచనా వేయడానికి, అంతర్గత డేటా, ప్రపంచ వనరులు, అత్యాధునిక నమూనాలను అనుసంధానిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ హాస్పిటల్స్ వైస్ ఛైర్మన్ పెన్మెత్స వెంకట సుబ్బ రాజు, సీఎస్ఐఆర్ విశిష్ట శాస్త్రవేత్త, మాజీ డైరెక్టర్, సెంటర్ ఫర్ సెల్యులార్ మాలిక్యులార్ బయాలజీ (సీసీఎంబీ) ప్రొఫెసర్ సీహెచ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సులో శ్రావణి హాస్పిటల్ నమోదు..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శ్రావణి హాస్పిటల్ నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు గాను, ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. గత సంవత్సరం శ్రావణి హాస్పిటల్ అందరికీ అందుబాటులో ఉండడే విధంగా ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ను మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. హాస్పిటల్ ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా యాప్ ను విడుదల చేయడం అభినందనీయమని శ్రావణి హాస్పిటల్ యజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కమిషనర్ శ్రీ లీల, ఎస్పీ ఇంటెలిజెన్స్ శిరీష రాఘవేంద్రరావు హాజరయ్యారు. అనంతరం ఆసుపత్రి మేనేజ్మెంట్ సభ్యులు శ్రావణి చెట్టుపల్లి, డాక్టర్ నవీన్ చెట్టుపల్లి, ప్రసాద్ నీలం లు మాట్లాడుతూ... గత సంవత్సర కాలం నుంచి ఆసుపత్రి తరువున ఎన్నో ఉచిత వైద్యుత్ శిబిరాలు నిర్వహించామని, ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించమని వెల్లడించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన క్యాంపెయిన్ కు ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కావడం తమ అందరికీ సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

★డెర్మ్ ఆరాను ప్రారంభించిన హీరో నిఖిల్ సిద్దార్థ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:బంజారాహిల్స్ రోడ్ నంబర్ 11 లో నూతనంగా ఏర్పాటు చేసిన డెర్మ్ ఆరా స్కిన్ అండ్ హేర్ క్లినిక్ ను ప్రముఖ టాలీవుడ్ సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ ముఖ్యం గా గ్లామర్ రంగం లో ఉండే వాళ్ళు ప్రతీ సినిమాకు విభిన్నంగా, అందంగా కనిపించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారని ఆ సమయం లో మాకు అనుభవజ్ఞులైన డాక్టర్లు ఎంతో సహకరిస్తుంటారని అన్నారు. ప్రస్తుతం సినీ, టీవీ ప్రముఖుల కంటే సోషల్ మీడియాలో లక్షలాదిమంది ఫేమస్ అవుతున్నారని వారు కూడా ఇప్పుడు స్కిన్, హెయిర్ కాపాడుకోవడానికి, మెరుగులు దిద్దుకోవడానికి పరుగులు తీస్తున్నారని, అలాంటి వారికి ఇటువంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్న డెర్మ్ ఆరా స్కిన్ అండ్ హెర్ లాంటి డెర్మటాలజీ క్లినిక్ లు ఉపయోగపడతాయని అన్నారు. వైద్యురాలు సుమ దివ్య మాట్లాడుతూ నగరంలోని తాము అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు యూఎస్ఎఫ్డీ అప్రూవ్డ్ సాంకేతిక యంత్రపరికరాలు వాడుతున్నామని, అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ పొందిన వైద్యులతో, సిబ్బందితో తాము సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త పింకీరెడ్డితో పాటు పలువురు వైద్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో పారా అథ్లెట్లకు సత్కారం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆదిత్య మెహతా ఫౌండేషన్, జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రసూల్ పూరాలోని ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో పారా అథ్లెట్లను సత్కరించారు. తెలంగాణ గవర్నర్, లెఫ్టినెంట్ గవర్నర్ ఆఫ్ పాండిచ్చేరి తమిళిసై సౌందరరాజన్ వీడియో సందేశం అందించారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్, జవహర్ నవోదయ విద్యాలయ సమితి చేస్తున్న సేవలను కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్నారు. పారాలింపిక్స్ 2024కు అర్హత సాధించిన అర్షద్, జ్యోతిల అంకితభావం, పట్టుదల ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ వంటి అంతర్జాతీయ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు, ఆసియా క్రీడల్లో పాల్గొని పారాలింపిక్స్ 2024కు అర్హత సాధించిన క్రీడాకారులకు ఈ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా నటి, నిర్మాత లక్ష్మి మంచు, ఏఎంఎఫ్ ట్రస్టీ, పాస్ట్ మిసెస్ ఇండియా, ఎంటర్‌ప్రెన్యూర్ శిల్పా రెడ్డి, ఎన్ఎండీసీ ఛైర్మన్ అమితవ్ ముఖర్జీ, జే ఎన్ వీ సౌత్ రీజియన్ హెడ్, డిప్యూటీ కమిషనర్ టీ గోపాల్ కృష్ణ, ఏఎంఎఫ్ ఫౌండర్ ఆదిత్య మెహతా హాజరయ్యారు. జ్యోతి (15 ఏళ్లు) జావెలిన్‌లో కాంస్యంతో పాటు డిస్కస్ త్రోలో షాట్‌పుట్తో రజత పతకం గెలుచుకున్నారు. హ్యాండ్‌సైక్లింగ్‌లో ప్రశాంత్ కాంస్యం సాధించారు. డిస్కస్ త్రోలో వేణు స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. శివ (16 ఏళ్లు) జావెలిన్‌లో బంగారు పతకం, షాట్‌పుట్‌లో రజతం సాధించారు. జాను (15 ఏళ్లు) జావెలిన్‌లో కాంస్యంతో సత్తా చాటారు. శివాని (15 ఏళ్లు) షాట్‌పుట్‌లో ఒకటి, జావెలిన్‌లో రెండు బంగారు పతకాలు సాధించారు.

## లయోలా పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు సందడి చేసిన మిత్రులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని లయోలా మోడల్ హై స్కూల్ పదవ తరగతి 1987 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత అందరు ఒక చోట కలిశారు. ఈ సందర్భంగా ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటు ఒకరి నొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మధుర జ్ఞాపకాలతో పరిసరాలను మైమరిచిపోయారు. తుర్కయంజాల్ బ్రాహ్మణపల్లి రోడ్డులోని రివర్ రిచ్ ఫామ్ హౌస్‌లో జరిగిన ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆద్యంతం సందడిగా సాగింది. ఈ సందర్భంగా అందరు ఆనాడు చేసిన చిలిపి చేష్టలు, అల్లరి పనులను గుర్తు చేసుకుంటు ఈనాటి సమ్మేళనం మాదిరిగా ప్రతి సంవత్సరం అందరం కలిసి రోజంతా సందడిగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సంరద్భంగా ఒకరి నొకరు కుటుంబ బాద్యతలు, ఉద్యోగ బాధ్యతల గురించి చర్చించుకొని ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే ఆదుకోవాలనే అభిప్రాయానికి వచ్చారు. ఈ సమ్మేళనం కార్యక్రమంలో టి.ఎస్.ఎస్ ప్రసాద్, సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సుదీర్‌రెడ్డి, కొషోర్‌కుమార్, లక్ష్మణ్‌గౌడ్, రమేష్‌గౌడ్, వెంకటరమణ, ఇందిర, సింధూర్‌లతో పాటు మొత్తం 40 మంది పాల్గొని రోజంతా సందడిగా గడిపారు.

## భీమా రంగంలో రమేష్‌కి అంతర్జాతీయ హెూదా

### ఎండిఆర్టీ యూఎస్‌ఏ - 2024 అర్హత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భీమా రంగంలో ఐతరాజు రమేష్ కి అంతర్జాతీయ గుర్తింపు దక్కింది. భీమా వ్యాపార ప్రపంచంలో అత్యుత్తమ గుర్తింపు కలిగిన ఎండిఆర్టీ ( మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ ) యూఎస్ఏ - 2024 ఏడాదికి అర్హత సాధించినట్లు తెలిపారు. వనస్థలి పురంనకు చెందిన రమేష్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ డివిజన్ చైతన్యపురి బ్రాంచ్ ఏజెంట్‌గా సేవలు అందిస్తున్నారు. ప్రతిభ చూపినందుకు ఉత్తమ గుర్తింపు కల్పించినట్లు పేర్కొన్నారు. డివలప్‌మెంట్ ఆఫీసర్ వివేక వర్ధన్‌రెడ్డి, వనస్థలిపురం బ్రాంచ్ మేనేజర్ శివకృష్ణ అతన్ని అభినందిస్తు శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ చేస్తున్న సేవలకు ఇది అంతర్జాతీయ గుర్తింపు అని కొనియాడారు. అతి చిన్న వయస్సులో హోదా దక్కడం యువకులకు ఆదర్శమని పేర్కొన్నారు. తనకు సహకరించిన విలువైన పాలసీదారులకు, మిత్రులకు రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భీమా సేవల్లో ఎల్లపుడు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా రమేష్ తెలిపారు.

## బహుజన వాది గిరియాదవ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాలి

-బడుగుల నేత గిరి యాదవ్ సేవలు మరువలేనివి

-ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, బహుజనులకు రాజ్యాధికారం రావాలని నిరంతరం శ్రమించిన ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ డాక్టర్ గిరి యాదవ్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నగరంలోని సితార హోటల్‌లో ఏర్పాటు చేసిన గిరి యాదవ్ సంతాపసభలో ప్రజా పార్టీ నాయకులు, అభిమానులు, మిత్రులు, మేదావులు పాల్గొని గిరి యాదవ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గిరియాదవ్ నీతి, నిజాయితీకి మారు పేరుగా నిలిచారన్నారు. నిరంతరం పేద ప్రజలు, బహుజనుల విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపై చర్చిస్తు ఈ రంగంలో బడుగులు ముందుండాలని పరితపించే వారని గుర్తు చేశారు. కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా పేదవాళ్లతో సన్నిహితంగా ఉండేవారన్నారు. నేటి తరం నాయకులు గిరి యాదవ్ ను ఆదర్శంగా తీసుకోవాలని తద్వారా బడుగుల సంక్షేమానికి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంజియాదవ్, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, ఈశ్వర్, ప్రశాంత్ యాదవ్, రాజేష్, అరవింద్, గిరియాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కనుల పండువగా నాట్యం..

ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ ఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ /హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా/శ్రీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ సైదాబాద్ ఆధ్వర్యం లో సంక్రాంతి కూచిపుడి నాట్య పోటీలు /సంక్రాంతి సుందరి బిరుదు ప్రదానం కార్యక్రమాలు జరిగాయి.టెంపుల్ ఆడిటోరియం లో ఈ వేడుకలు జరిగాయి. 4000/2500/1500/1000 - 1000 నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఉషారాణి లలిత ధన లక్ష్మి అరుణ సంతోషి దేవి సౌందర్య ప్రజ్ఞ ప్రవల్లిక అన్నపర్తి జీ.అర్చన డీ.కావేరి నాట్య పోటీల్లో పాల్గొన్నారు. సుమారు 20మంది కవులు కవితాగానం చేశారు. సంస్థల అధ్యక్షుడు డాక్టర్. వై ఎస్ ఆర్ మూర్తి నాట్య డాక్టర్ పీ. ప్రవీణ ఏ.రామా గౌడ్ డాక్టర్ బీ. భాను ప్రసాద్ పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతి పట్ల దాడులు జరిగితే ఉపేక్షించేది లేదు

**-ఆవును రక్షించేందుకు తాను ధర్మ రక్ష అనే సంస్థను స్థాపన -తెలంగాణలో ఆవు శాపం తగిలే కేసీఆర్ సర్కారు కూలిపోయింది -గుడివాడలోని తాళ్ళూరి కల్యాణ మండపంలో ఆజాద్ హిందూ బోర్డ్, వాసవి ఇంటర్నేషనల్ పరివార్ కృష్ణా జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన హిందూ ఆత్మీయ సమ్మేళనంలో -హిందూ టైగర్, బీజేపీ లీడర్ డా. చికోటి ప్రవీణ్ కుమార్**



హైదరాబాద్, మేజర్ న్యూస్; హిందూమతం, హిందుత్వంపై దాడి జరిగితే ప్రతీ ఒక్కరూ తిరగబడాలని హిందూ టైగర్, బీజేపీ లీడర్, డా. చికోటి ప్రవీణ్ కుమార్ అన్నారు. దివ్యగుండు తనపై దాడి జరిగితే తిరగబడి పరిస్థితి ఉందని..అలాంటిది మన సంస్కృతి, సంప్రదాయం, మన హిందుత్వంపై దాడులు, ఆలయాల ఆక్రమణలు జరిగితే ఖచ్చితంగా ఎదుర్కోవాలని సూచించారు. కానీ ఇతర మతస్థుల్లో ఉన్న ఐక్యత హిందువుల్లో కనిపించదని ఆవేదన వ్యక్తంచేశారు. హిందువులు ఐక్యంగా ఉండాలని..ఐక్యంగా పోరాటం చేయాలని కోరారు. వందల వేల ఏండ్ల చరిత్ర గల మన సంస్కృతి, సంప్రదాయాలని పాస్టర్లు, క్రిస్టియన్ సంస్థలు నాశనం చేయాలని కుట్ర పన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఎంతో మంది హిందూ మతాన్ని నాశనం చేయాలని ఎన్నో ఏళ్లుగా ప్రయత్నం చేశారని, ఔరంగజేబు వంటి ఎంతో మంది దండయాత్రలు , ఆలయాలను ధ్వంసం చేయాలని చూశారని కానీ ఏమీ చేయలేకపోయారని గుర్తు చేశారు. అలాంటిది ఈ పాస్టర్లు, క్రిస్టియన్ సంస్థలు ఎం చేస్తాయన్నారు. హిందుత్వాన్ని కాపీ చేస్తూ హిందూ మంత్రాలను కాపీ చేస్తూ జనాలను మోసం చేస్తున్నారని, చాపకింద నీరులా దేశంలో పాకిపోతున్నా క్రిస్టియన్ సంస్థలను హిందువులు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హిందువులు , హిందూ సంప్రదాయలు, మన చరిత్ర, మన సంస్కృతి గురించి పిల్లలకు చిన్నప్పటి నుంచే నేర్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క తల్లిదండ్రులపై ఉందన్నారు. దేశంలో అవును పూజించే సంస్కృతి తరిగిపోతోందని ఆవేదన వ్యక్తంచేశారు. అవుకు ఒక గొప్ప గుణం ఉందన్నారు. యజమాని చేయి ద్వారా యజమాని శరీరంలో ఉన్న రోగాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా ఔషధ గుణాలున్న గడ్డి, ఆకులు మేసి వాటిని పాల ద్వారా యజమాని రోగాలను నయం చేస్తుందన్నారు. అలాంటి గోవును అందరూ రక్షించుకోవాలని కోరారు. తెలంగాణలో ఆవు శాపం తగిలే కేసీఆర్ సర్కారు కూలిపోయిందన్నారు. కేసీఆర్ పాలనలో గోవధ విపరీతంగా జరిగిందని ..ఈ విషయాన్ని తాను తెలంగాణ ఎన్నికల ప్రచారంలో చెప్పినట్లు గుర్తు చేశారు. గో శాపం తగిలింది కాబట్టే కేసీఆర్ ఫామ్ హౌస్ కు పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. అవును రక్షించేందుకు తాను ధర్మ రక్ష అనే సంస్థను స్థాపించినట్లు చెప్పారు. తాజాగా స్థాపించబడిన ఆజాద్ హిందూ బోర్డ్ కూడా గో రక్షకులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. హిందూ మతానికి ఎంతో గొప్ప చరిత్ర ఉందని..చిన్న సంతోషాలు, ప్రలోభాలకు లొంగి మతం మారితే వారి కంటే పాపాత్ములు ఉండరని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుడివాడలోని తాళ్ళూరి కల్యాణ మండపంలో ఆజాద్ హిందూ బోర్డ్, వాసవి ఇంటర్నేషనల్ పరివార్ కృష్ణా జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన హిందూ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హిందూ టైగర్, బీజేపీ లీడర్ డా. చికోటి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. శివ స్వామీజీ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆజాద్ హిందూ బోర్డ్ పోస్టర్ ను శివ స్వామీజీతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుడివాడ విచ్చేసిన డా. చికోటి ప్రవీణ్ కి అభిమానులు, హిందూ బంధువులు ఘన స్వాగతం పలికారు. డా. చికోటి ప్రవీణ్ తో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. అంతకుముందు డా. చికోటి ప్రవీణ్ గారు విజయవాడ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చిన డా. చికోటి ప్రవీణ్ ని ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం కనకదుర్గమ్మ తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వాదం అందజేశారు.

# బాధితుడికి వైద్యంకోసం సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కును అందజేసి కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ చార్మినార్‌లోని జహనుమా ప్రాంతానికి చెందిన షేఖ్ అబ్దుల్ హలీమ్ అనే బాలుడికి వైద్యంకోసం సి.ఎం.ఆర్.ఎఫ్. కింద రూ.50వేల ఏల్.ఓ.సి.ని బాలుడికి తండ్రికి ఆదివారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అందజేశారు.

# సి.ఎం. రేవంత్‌రెడ్డి వంద రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నభూతే నభవిష్యతే-సీనియర్ నేత శోభ పాండే



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి వంద రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నభూతే నభవిష్యత్తుగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను బి.ఆర్.ఎస్. నేతలు జీర్ణించు కోలేక పోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాజీ సి.ఎం. కె.సి.ఆర్. పాలనలో చోటుచేసుకున్న అవినీతి,ప్రజా ధనం దుర్వినియోగం,స్కామ్‌లపై పూర్తి దృష్టిని కేంద్రీకరించడంతో, బి.ఆర్.ఎస్. నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని టి.పి.సి.సి. రాష్ట్ర మహిళా విభాగం సీనియర్ నాయకురాలు శోభ పాండే పేర్కొన్నారు. ఆదివారం లంగర్‌హౌజ్‌లోని ప్రశాంత్‌నగర్‌లోగల ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శోభ పాండే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడంలో తప్పకుండ కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధిస్తుందన్నారు. బి.ఆర్.ఎస్. పాలన అంతా అవినీతి,కుటుంబ నియంత పాలనలో తొమ్మిదిన్నర ఏళ్ళ రాక్షస పాలన కొనసాగిందని,రాష్ట్ర ప్రజలుసైతం బి.ఆర్.ఎస్. పాలనపట్ల తీవ్ర వ్యతిరేకతను కనబర్చి,కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారని ఆమె గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను తు.చ. తప్పకుండ నేరవేర్చి,రాష్ట్ర ప్రజల్లో మరింత ఆదరణను సంపాదించుకుంటుందన్నారు. బి.ఆర్.ఎస్. నేతలకు అధికారాన్ని కోల్పోవడంతో, దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని,వీరి ఆరోపణలను రాష్ట్ర ప్రజలు మరోసారి నమ్మి మోసపోయే పరిస్థితిలో లేరని ఆమె ఏద్దేవా చేశారు.

# రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, హైదరాబాద్, అగర్వాల్ శిక్షా సమితి వారు సంయుక్తంగా అగర్వాల్ శిక్షా సమితి, చర్మమాన్, హైదరాబాద్ ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమ అనంతరం, అధ్యక్షులు, అగర్వాల్ శిక్షా సమితి ప్రమోద్ కుమార్ కేడ్రా, అగర్వాల్ శిక్షా సమితి ముఖ్య సభ్యులు డా.నమ్రత శర్మ, డైరెక్టర్ రెనోవా హాస్పిటల్స్, డా.పాలంకి సత్య దత్తాత్రేయ, డైరెక్టర్ చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, డా.యుగంధర్ శర్మ, సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, రవీందర్నాథ్ గరగ, సిఓఓ , రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, ఇతర వైద్యులను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు.అనంతరం రవీందర్నాథ్ గరగ మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్నికి తోడ్పాటు అందించిన అగర్వాల్ శిక్షా సమితి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రమోద్ కుమార్ కేడ్రా మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాల వలన నియమిత కాలంలో పరీక్షలు చేసుకోవడం వలన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకొని తగిన చర్యలు తీసుకోవచ్చని అంటూ మెగా వైద్య శిబిరం నిర్వహించిన గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ యాజమాన్యనికి, వైద్యులకి మరియు పారా మెడికల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ కు చెందిన వైద్యులు డా.పాలంకి సత్య దత్తాత్రేయ, డా.యుగంధర్ శర్మ, డా.రాఘవ్ సునీల్, డా. మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, డా. గాయత్రి, డా.సూర్య ప్రకాష్ హెడ్డా, డా.మధులత, డాక్టర్ నవీన్ రెడ్డి, డా.దివ్య కిరణ్, డా.మాధవి మాజేటి లతో పాటు ఇతర పారా మెడికల్ సిబ్బంది అగర్వాల్ సంఘం సభ్యుల కు సాధారణ వైద్య పరీక్షలతో పాటు గుండెకు సంబందించిన 2డి ఎకో, ఈసిజి, క్యాన్సర్ కు సంబందించిన ప్యాప్ స్మియర్ మరియు ఆర్ బి ఎస్ , బి పి , థర్మో మామోగ్రామ్ లాంటి పలు పరీక్షలు నిర్వహించి వారికీ అవసరమైన సూచనలు జారీ చేశారు. సుమారు 500 పైగా అగర్వాల్ శిక్షా సమితి సిబ్బంది, కుటుంబ సభ్యులు, స్థానిక అగర్వాల్ కమిటీ సభ్యులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరం లో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్(22బూత్ ల) కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శేరిలింగంపల్లి నియోజక వర్గ ఇంఛార్జి జగదీష్ గౌడ్ ఆదేశాల మేరకు భాగ్యనగర్ కాలనీ లోని జి.వి.ఆర్ కార్యాలయంలో జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నూతన కార్యవర్గం బూత్ స్థాయి డివిజన్ అనుబంధ సంఘాల కమిటీ ను ఎన్నుకోవడం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణకు అవినీతి తో పాటు అప్పులు తెచ్చిందని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన కృష్ణమోహన్ ని గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం (ఎ.ఐ.ఎ.వై.యస్) అధ్యక్షులు కర్క నాగరాజు సీఐని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ సెక్టార్ ఎస్.ఐ ప్రేంకుమార్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కుతాడి కృష్ణ, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ పూజిత అక్షత కలశకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పుర స్క రిం చుకుని నిర్వ హిస్తున్న శ్రీరామ పూజిత ఆక్షత కలశంకు తెలంగాణ రాష్ట్ర బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు కుటుంబ సమేతంగా అక్షత కలశంకు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీరాముడిపట్ల తనకు ఉన్న భక్తిని చాటుకున్నారు. శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని తానుసైతం అయోధ్యకు వెళ్ళి శ్రీరాముడిని దర్శించుకుంటానని ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు తెలిపారు.

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ శ్రీ హరిహర కళాక్షేత్రంలోని శ్రీ సీతా రామ చంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన లక్ష తులసి అర్చన పూజా కార్యక్రమంలో కార్పోరేటర్ పండాల సతీష్ గౌడ్ స్వామివారిని తులసీ దళంతో శ్రీ రామచందద్రపురం అర్చన చేసి అనంతరం ప్రత్యేక పూజలో నిర్వ హించారు.ఈ కార్య క్రమంలో సురేష్ నాయుడు, ప్రసాద్ రెడ్డి, సాంబశివ రెడ్డి,ఎల్, వేణు, పవన్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులంతా చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

## రంగాపూర్ హిప్పోక్యాంపస్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్ల, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి








నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 07): విద్యార్థులంతా చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, లక్ష్యసాధనకు పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడలు, సామాజిక స్పృహలపై మక్కువ, అవగాహన పెంచుకోవాలని వారు కోరారు. నందిగామ మండలం రంగాపూర్ హిప్పో క్యాంపస్ హై స్కూల్‌లో ఆదివారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, స్థానికులతో కలిసి కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వళన గావించి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతికత పెరుగుతున్న నేటి తరుణంలో విద్యార్థులంతా విద్యపట్ల అజాగ్రత్త వహించకుండ ఏకాగ్రత , పట్టుదలతో విద్యాభ్యాసం గావించి ఉన్నత స్థానాలకు చేరుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులకు పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. అనంతరం విద్య, క్రీడల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు వారు ప్రోత్సహక బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మంజుల తులసిరాం నాయక్, ఎంపిటిసిలు కుమారస్వామిగౌడ్, కొమ్ము కృష్ణ,వివిధ గ్రామాల సర్పంచులు రమేష్ , పాండురంగారెడ్డి, ప్రముఖ వ్యాపారవేత గోవర్ధన్ గౌడ్, నాయకులు రవీందర్ గౌడ్, దేవేందర్, తేజ, నర్సింహులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు అన్ని విధాల అండగా ఉంటా..

## మాజీ మంత్రి శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 07); బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘానికి అన్ని విధాల అండదండగా ఉంటానని మాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వాగత్ గ్రాండ్ హోటల్లో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటుచేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.... ఆర్యవైశ్యుల అభ్యున్నతనికి కృషి చేస్తానన్నారు. వాసవిమాత దేవాలయ నిర్మాణం కోసం ఆర్యవైశ్యులకు గతంలో స్థలం కేటాయించి ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేశానని తెలిపారు. అదేవిధంగా బిఎంసిల్లో విద్యాలయ ఏర్పాటుకు స్థల కేటాయింపుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికలలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మూడోసారి మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఎన్. శ్రీనివాస్ గుప్తా అధ్యక్షత తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, ఆర్యవైశ్య నాయకులు ఆమ్రాది లక్ష్మీనారాయణ గుప్త, మాజీ ఎంపీపీ లావణ్య, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఆర్యవైశ్య సంఘం స్థానిక నాయకులు శ్రీనివాస గుప్తా, రమేష్ గుప్తా వారితో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలను వినియోగించుకోవాలి :ఎంపిపి. మంద జ్యోతి పాండు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



కందుకూరు,మేజర్ న్యూస్( జనవరి 07) నిస్వార్థంగా , స్వచ్ఛందంగా సేవలు అందించే లయన్స్ క్లబ్ కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మంద జ్యోతి పాండు కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమంగల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారభించి మాట్లాడుతూ ప్రతి ఆదివారం వారాంతపు అంగడి కాబట్టి వివిధ దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు ఈ కార్యక్రమం చక్కగా ఉపయోగపడిందని చెప్పారు. అంతకుముందు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా మాజీ గవర్నర్ గంగాపురం చెన్నకిషన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణా వ్యాప్తంగా మిల్స్ ఆన్ వీల్స్ అని ఈ ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని లయన్స్ మల్టిపుల్ జిల్లా నిర్వహిస్తున్నదని, ఈరోజు ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి కూతురు అంకితా రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా వారి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. మండల పరిధిలోని వ్యక్తులు ఎవరైనా వారి జన్మదినం , వివాహ వార్షికోత్సవ సందర్భంలో ఈ కార్యక్రమాన్ని చేసుకోవచ్చుని, లయన్స్ క్లబ్ వాహనాన్ని పంపించగలమని,ఇట్టి అవకాశాన్ని దయామయులైన ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ నిమ్మ అంజి రెడ్డి,చార్టర్ అధ్యక్షుడు డా జి మహేంద్ర కుమార్ రెడ్డి , మాజీ అధ్యక్షుడు తాళ్ల అంజయ్య, సెక్రటరీ కే. వెంకటేశ్వర్లు గుప్త ,ఆమనగల్లు సభ్యులు రాజేందర్ , బిచ్యా నాయక్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామిలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసి చూపుతుంది

## - టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 07): ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల హామితో పాటు సంక్షేమ పథకాలకు సంబంధించిన హామిలన్నింటిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పక అమలుచేసి చూపుతుందని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి సభ్యులు , ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక రాష్ట్రమిచ్చిన సోనియా గాంధీ రుణాన్ని కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టి ప్రజలు తీర్చుకున్నారని, రాబోయే లోకసభ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పక్షాన నిలిచి కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారమిచ్చేలా తోడ్పాటునందించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్నదని, రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు, ఎమ్మెల్యేలు, ప్రజలకు ఇచ్చే విలువను, గౌరవాన్ని చూస్తేనే తెలంగాణలో నియంత పాలన అంతరించిపోయి ప్రజాపాలన ఆరంభమైనట్లు స్పష్టమవుతున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ వివరించారు.

# బిటిఆర్ మ్యాక్ ప్రాజెక్టులో అయోధ్యరాముని అక్షింతలు పంపిణీ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 07): మండలంలోని తుమ్మలూర్ గ్రామం బిటిఆర్ మ్యాక్ ప్రాజెక్టులో గడప గడపకు అక్షింతలు పంఫిణీ చేశారు. ఆదివారం మ్యాక్ ప్రాజెక్టులో నివాసం ఉన్న ప్రముఖ గాయని ఎస్‌పి జానకీని కలసి అయోధ్య శ్రీరాముడి అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,ఎంపీటీసీ మద్ది రాంరెడ్డి, ఉపసర్పంచ్ కటికల శ్రీహరి, మ్యాక్ సభ్యులు గోపాల్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, చెల్మరెడ్డి, వెంకటరెడ్డి, ఝన్సీ, రామచెంద్రరెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.